ప్రభుత్వ మోసాలను ఎండగడదాం



సోమరాజుపల్లిలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ



బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న నేతలు

సింగరాయకొండ: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేసేలా ఇంటింటి ప్రచారం చేయాలని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా అన్నారు. మండలంలోని సోమరాజుపల్లిలో సోమవారం రాత్రి బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ, పార్టీ గ్రామ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు ఆధ్వర్యంలో క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించి కూటమి ప్రభుత్వ మోసాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షేక్ సుల్తాన్,కూనం నరేంద్రరెడ్డి, రాపూరి ప్రభావతి, సుదర్శి వెంకట్రావు, ఎంపీటీసీ బాపట్ల రమణమ్మ, యనమల మాధవి, వేల్పుల మాలకొండయ్య, దేవెళ్ల రమణమ్మ, వేల్పుల పెదబాబు, షేక్ మహబూబ్‌భాషా, షేక్ అహమ్మద్, లోకేష్‌రెడ్డి, కత్తి రవి, బాపట్ల పవన్, పుల్లా చంద్రశేఖరరెడ్డి, చొప్పర వెంకన్న, సయ్యద్ ఆబిద్‌ఆలీ, పఠాన్ రియాజ్,షేక్ మహమ్మద్‌బాషా, షేక్ సలీం, గాదంశెట్టి గుప్తా, సోమిశెట్టి సురేష్, చుక్కాకిరణ్‌కుమార్,మిడస అశోక్, గొల్లపోతు గోవర్ధన్, కోమిట్ల వెంకారెడ్డి, షేక్ అల్లా భక్షు, షేక్ కరీం, తాంగ్ర రమ్మూర్తి, షేక్ రఫీ, పి సునీల్, బుజ్జమ్మ, సురేష్, పాకనాటి సుబ్బారెడ్డి, కె వెంకారెడ్డి, అరవశ్రీను, వినోద్, మాదాల శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

కొండపి: కూటమి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని పెట్లూరులో పెట్లూరు, చౌటపాలెం గ్రామాల్లో చిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమాలు నిర్వహించారు. సంక్షేమాన్ని వదిలేసి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడు చంద్రమౌళికి చెందిన బొప్పాయి తోట ధ్వంసం రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదన్నారు. అనంతరం బాబు షూరిటీ..మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాకా పిచ్చిరెడ్డి, నియోజకవర్గ ఇంటలెక్చువల్ అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ, నాయకులు వేముల రమేష్, చిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, శ్రీను చంద్రమౌళి, బ్రహ్మారెడ్డి, వెంకట్ నారాయణ, మాదాల సుబ్బారావు, ఎంపీటీసీ కోటిరత్నం, సుల్తాన్, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమష్టిగా పట్టణాభివృద్ధి చేద్దాం



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి

కనిగిరిరూరల్: పట్టణంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని వార్డుల్లో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు, నీటి సమస్యలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా దొరువు అభివృద్ధికి చర్యలు తీసుకుందామని, పరిశుభ్రత కార్యక్రమాలు చేపడదామని తెలిపారు. చరిత్రకు ఆనావాళ్లుగా కల్గి ఎందరికో నీటిని అందించిన దొరువు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి కోరారు. అలాగే 18వ వార్డులోని ప్రధాన రహదారులు, పాఠశాలల వద్ద గల రోడ్లు గోతుల మయంగా ఉన్నాయని వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌన్సిలర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత రూ.7 లక్షలతో పునరుద్ధరించిన కౌన్సిల్ సమావేశ హాల్‌ను ప్రారంభించారు. వైస్ చైర్మన్ రాచపుడి మాణిక్యరావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఏఈ మాధవరావు, టీపీఎస్ సువర్ణ కుమార్, ప్రదీప్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

పామూరు: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ భీమానాయక్ అన్నారు. స్థానిక జూనియర్ కాలేజీలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటారని, వారి ఆకాంక్షలు వమ్ము చేయవద్దని సూచించారు. చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు బానిసలుకావద్దన్నారు. పామూరు ఎస్సై కిషోర్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని నేతివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై ప్రేమ్‌కుమార్ అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చెడు వ్యసనాలు వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రవితేజ భౌతికకాయానికి నివాళి



రవితేజ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మంజు భార్గవి, కుటుంబ సభ్యులు

సీఎస్‌పురం(పామూరు): మండలం పరిధిలోని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కందెర రవితేజ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి గ్రామానికి వెళ్లి రవితేజ భౌతికకాయానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో దద్దాల పెద్ద మాలకొండయ్య, దద్దాల లక్ష్మమ్మ, గ్రామ సర్పంచ్ పందిళ్ల నాగమణి, ఈర్ల శ్రీను, తోక బ్రహ్మయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అర్హులకు భూహక్కు పత్రాలు అందించండి

సింగరాయకొండ: అర్హులకు భూ లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలు అందించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవీ కృష్ణారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్వామిత్ర పథకంపై గ్రామ సచివాలయ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ కృష్ణారావు మాట్లాడుతూ గ్రామాల్లో సమగ్ర సర్వే చేసి భూ హక్కు పత్రాలు ఇవ్వాలని, ఇందుకోసం భూములను ఏ విధంగా కొలతలు తీసుకోవాలో వివరించారు. సర్వేయర్ కె.స్నేహ, డిప్యూటీ ఎంపీడీఓ ఆర్ రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు, సర్వేయర్‌లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

343 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రానికి జమ్ములపాలెం, తుమాడు గ్రామాలకు చెందిన రైతులు 818 బేళ్లను వేలానికి తీసుకురాగా 343 బేళ్లను తిరస్కరించి 475 బేళ్లను కొనుగోలుచేశారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.236.21 పలికింది. వేలంలో మొత్తం 33 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

సింగరాయకొండ: ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఒకేషనల్ కోర్సులో పార్ట్ టైం లెక్చరర్ పోస్టుకు ఖాళీలు ఉన్నాయని దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని చెప్పారు.

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

కనిగిరిరూరల్: రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కనిగిరి యువకుడు ప్రతిభ చాటాడు. ఈ నెల 26, 27 తేదీల్లో గుంటూరు జిల్లా రేవేంద్రపాడులో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 93 కేజీల విభాగంలో కనిగిరికి చెందిన ఎస్‌కే ఖాదర్ షరీఫ్ ద్వితీయస్థానంలో నిలిచాడు. ఈ మేరకు పవర్ లిఫ్టింగ్ శిక్షకుడు ఇమాం వలి, ఎంఈఓ జె.ప్రసాద్‌రావు, భద్రయ్య తదితరులు షరీఫ్‌ను అభినందించి సన్మానించారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

పీసీపల్లి: మండల పరిధిలోని నేరేడుపల్లి పొలాల్లో పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై కోటయ్య తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.5,150 స్వాధీనం చేసుకొని వారిని కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. పేకాట, కోడి పందేలు నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

52 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం 52 మందికి కాలేయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ దార్ల సందీప్ తెలిపారు. మండలంలో 14 ఆరోగ్య సెబ్ సెంటర్ల పరిధిలోని వారికి ముందస్తుగా కామెర్ల పరీక్షలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఎం కేవీ చెన్నయ్య, సూపర్‌వైజర్లు బాలు, పద్మావతి, ల్యాబ్ సిబ్బంది, నారాయణరెడ్డి, నర్సులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఎస్‌కే ఖాశీంపీరా

మద్దిపాడు: మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా షేక్ ఖాశీంపీరా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్ జగదీష్ బాపట్లలో జరుగుతున్న శిక్షణ తరగతులకు వెళ్లినందున మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్న ఖాశీంపీరాకు జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హనుమంతునిపాడు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని డాక్టర్ సందీప్, మలేరియా సబ్ యూనిట్ అధికారి డాక్టర్ రామాంజనేయులు అన్నారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు అధికంగా పెరుగుతాయన్నారు. తీవ్రమైన జ్వరం, కండరాలు, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, వికారం, వాంతులు డెంగీ లక్షణాలని, ఆ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఎస్‌ఓ అంజమ్మ, ఏఎన్‌ఎం భాగ్యమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మద్దిపాడు: మండలంలోని రావెళ్లవారిపాలెం, ధర్మవరం, వెంకటకృష్ణాపురం, జంగాలపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ ఎంవీవీ రంగయ్య పరిశీలించారు. రికార్డులు పరిశీలించిన అనంతరం విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు.

ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

హనుమంతునిపాడు: ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి దళితవాడ పిల్లలను విద్యకు దూరం చేసిన ఎంఈఓ పెద్దిరాజుపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.రఘురాం డిమాండ్ చేశారు. మండలంలోని 15 పాఠశాలలను విలీనం చేయడంపై సంఘ నాయకులు గ్రామాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా దళితవాడలోని పాఠశాలలను అగ్ర వర్ణాలున్న గ్రా మాల్లో పిల్లల తక్కువున్న పాఠశాలకు విలీనం చేయడం దారుణమన్నారు. ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని పాఠశాల వద్ద నిరసన తెలియజేశారు. సుధా, ఏసేబు, కమలాకర్, గురవయ్య, మహేష్ బాబు పాల్గొన్నారు.